అక్షరశక్తి

The Power of Pen

Evening Daily

సంపుటి: 20 | సంచిక: 348 | వరంగల్ | సోమవారం, 02 నవంబర్ 2026 | పేజీలు: 08



ఎమ్మెల్యే మౌనమెందుకు?

3

గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ కాజీపేట వైఎస్సార్ నగర్‌లో పేదల గుడిసెలను కూల్చివేసే కుట్రలు జరుగుతున్నా.. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారు? నాడు వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు స్వయంగా పేదల కోసం గుడిసెలు వేయిస్తే.. ఇప్పుడు వాటిని తొలగించే కుట్రలో ఇదే పార్టీ నేతలే భాగస్వాములవుతున్నారనే ఆరోపణలు బలంగా వస్తున్నా.. ఎందుకు మాటకూడా మాట్లాడడం లేదు? గత అసెంబ్లీ ఎన్నికల్లో స్వయంగా వైఎస్సార్ నగర్‌లో తిరిగి, ఓట్లు అభ్యర్థించిన నాయిని.. ఇప్పడెందుకు అటువైపు కన్నెత్తిచూడడం లేదు? వైఎస్సార్‌నగర్ భూమిని కొట్టేసే కుట్రలో స్వయంగా పార్టీ కోసం పనిచేసిన శ్రేణులే బలైపోయే ప్రమాదం ఉన్నా.. ఎందుకు పట్టించుకోవడం లేదు..? గుడిసెలను ఖాళీ చేయించేందుకు ఓ నాయకుడు బెదిరింపులకు పాల్పడుతున్నా.. రౌడీమూకలను పేదలపైకి పంపిస్తున్నా.. తనకేమీ పట్టనట్లు ఉండడంలో ఆంతర్యమేమిటి..? ఇప్పుడు ఇవే ప్రశ్నలు గ్రేటర్ ప్రజల మెదళ్లను తొలుస్తున్నాయి. పేదలకు అన్యాయం జరుగుతున్న సమయంలో అండగా నిలబడాల్సిన స్థానిక ఎమ్మెల్యే మౌనంగా ఉంటే.. ఇక వారికి దిక్కెవ్వరు? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. - *అక్షరశక్తి, ప్రధానప్రతినిధి*

- కాజీపేట వైఎస్సార్ నగర్ భూ వివాదంపై ఎమ్మెల్యే నాయిని మౌనం
- 2005లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గుడిసెల ఏర్పాటు
- వైఎస్సార్ నగర్ పేరుతో కాలనీ.. వందకుపైగా కుటుంబాల నివాసం
- ఇంటినంబర్లు, ఆధార్‌కార్డులు, లేబర్‌కార్డులు ఇక్కడి అడ్రస్‌తోనే
- స్వయంగా మైసమ్మతల్లి గడిని నిర్మించుకున్న పేదలు
- గత ఎన్నికల సమయంలో ప్రచారం చేసిన నాయిని
- ఆలయంలోనూ ప్రత్యేక పూజలు
- ఆరేడు నెలలుగా వైఎస్సార్‌నగర్‌పై కుట్రలు
- వందల కోట్ల విలువైన భూమిని కొట్టేసే ప్రయత్నం
- నకిలీ ఓనర్‌ను సృష్టించి, అండగా ఉంటున్న కాంగ్రెస్ నేతలు?
- ఖాళీ చేయించే బాధ్యతకు భారీ మొత్తంలోనే ఒప్పందం!
- రౌడీమూకలను రంగంలోకి దించిన వైనం
- ఇంత జరుగుతున్నా నాయిని మౌనంపై అనేక ప్రశ్నలు
- కాంగ్రెస్ పార్టీకి తీవ్రనష్టం తప్పదంటూ ప్రజల్లో చర్చ









గ్రేటర్ ప్రెస్‌క్లబ్‌కు ఎన్నికలు నిర్వహించండి

- అవసరమైతే అడహాక్ కమిటీ ఏర్పాటు చేయాలి
- బైలా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కార్యవర్గం
- సభ్యుల హక్కులకు భంగం.. నిర్వహణపై అనుమానాలు
- హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లకు టీడీఎంయూ ఆధ్వర్యంలో వినతిపత్రాలు



2

గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ డిజిటల్ మీడియా యూనియన్ (టీడీఎంయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పేయి, సత్యశారదలను యూనియన్ నేతలు కలిసి వినతిపత్రాలు అందజేశారు. ప్రెస్‌క్లబ్ బైలా ప్రకారం కార్యవర్గం పదవీకాలం రెండేళ్లు మాత్రమేనని, గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడం సభ్యుల హక్కులకు విఘాతమని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌కు 2022 డిసెంబర్‌లో ఎన్నికలు జరిగాయని, ఈ లెక్కన 2024 డిసెంబర్‌తోనే ప్రస్తుత కార్యవర్గం పదవీకాలం ముగిసిందని కలెక్టర్లకు వివరించారు. అయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా కార్యవర్గం కొనసాగుతుండటంపై సభ్యుల్లో ఆందోళన నెలకొందన్నారు. క్లబ్ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలంటే వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని కోరారు.

- *అక్షరశక్తి, హనుమకొండ*



22ఏ జాబితాలో మందారం గ్రామ భూములు..ఆందోళనలో 63 మంది ప్లాట్ల యజమానులు

- తమ భూములను 22ఏ జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్‌కు వినతి

అక్షరశక్తి, హనుమకొండ: పరకాల మండలం మందారం గ్రామంలోని భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో 63 మంది ప్లాట్ల యజమానులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలోని సర్వే నంబర్ 480/సి పరిధిలో ఉన్న ఎకరం భూమిలో 2013లో వెంచర్ ఏర్పాటు చేయగా, అప్పట్లో 63 మంది వ్యక్తులు ప్లాట్లను కొనుగోలు చేశారు.అయితే ప్రస్తుతం ఆ భూములను 22ఏ జాబితాలో చేర్చడంతో ప్లాట్ల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాము కొనుగోలు చేసిన ప్లాట్లను ఇతరులకు విక్రయించలేని పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు చేసిన భూములకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి కార్యాలయాలకు వెళ్తే రిజిస్ట్రేషన్ కావడం లేదని తెలిపారు. సంబంధిత మండల రెవెన్యూ అధికారి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌ఓసీ) ఇచ్చినప్పటికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముందుకు సాగడం లేదని వాపోయారు.ఈ సమస్యపై బాధిత ప్లాట్ల యజమానులు సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మందారం గ్రామంలోని సర్వే నంబర్ 480/సి భూములను 22ఏ జాబితా నుంచి తొలగించి, తమ ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ సమస్యను పరిష్కరించి కొనుగోలు చేసిన భూములపై హక్కులు అనుభవించేలా చూడాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.

గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్ట్

- 32 గ్రాముల గంజాయి స్వాధీనం



అక్షరశక్తి,మహబూబాబాద్: జిల్లా కేంద్రంలో గంజాయి తాగుతూ, విక్రయాలకు పాల్పడుతున్న ఒక యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి 32 గ్రాముల ఎండు గంజాయితో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు మహబూబాబాద్ టౌన్ సీఐ రఘుపతిరెడ్డి వెల్లడించారు.
మహబూబాబాద్ పట్టణ పరిధిలో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో బోడ పవన్ (A1, 26 సంవత్సరాలు, విద్యార్థి తోకబోడు తండా, మల్యాల) గంజాయి తాగుతూ పోలీసులకు చిక్కాడు. పోలీసులను చూసి పరారయ్యేందుకు యత్నించగా, అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.
పోలీసుల ప్రాథమిక విచారణలో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు బోడ పవన్.. తాళ్ల అభిషేక్ (A2, మంగలికాలనీ), మంజుల అనిల్ కుమార్ (A3, లెనిన్ నగర్) అనే వ్యక్తుల వద్ద గంజాయిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపాడు. అనంతరం ఆ గంజాయిని భూక్యా ఆదిత్య (A4, మిల్కీ కాలనీ), బాధవత్ వినోద్ (A5, బాబూనాయక్ తండా), అజ్మీరా కుమార్ (A6, మంగలికాలనీ), ఐలబోయిన నరేష్ (A7) అనే ఇతర యువకులకు విక్రయిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ దాడిలో A1 బోడ పవన్‌ను అరెస్ట్ చేసి, అతడి నుంచి 32 గ్రాముల ఎండు గంజాయి, ఒక ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రఘుపతిరెడ్డి చెప్పారు. కేసులోని మిగతా నిందితులు (A2 నుండి A7 వరకు) పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించినట్లు ఆయన పేర్కొన్నారు. గుట్కా, గంజాయి వంటి మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

గ్రేటర్ ప్రెస్‌క్లబ్‌కు ఎన్నికలు నిర్వహించండి

- అవసరమైతే అడహాక్ కమిటీ ఏర్పాటు చేయాలి
- బైలా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కార్యవర్గం
- సభ్యుల హక్కులకు భంగం.. నిర్వహణపై అనుమానాలు
- హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లకు టీడీఎంయూ ఆధ్వర్యంలో వినతిపత్రాలు





అక్షరశక్తి, హనుమకొండ: గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ డిజిటల్ మీడియా యూనియన్ (టీడీఎంయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పేయి, సత్యశారదలను యూనియన్ నేతలు కలిసి వినతిపత్రాలు అందజేశారు. ప్రెస్‌క్లబ్ బైలా ప్రకారం కార్యవర్గం పదవీకాలం రెండేళ్లు మాత్రమేనని, గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడం సభ్యుల హక్కులకు విఘాతమని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌కు 2022 డిసెంబర్‌లో ఎన్నికలు జరిగాయని, ఈ లెక్కన 2024 డిసెంబర్‌తోనే ప్రస్తుత కార్యవర్గం పదవీకాలం ముగిసిందని కలెక్టర్లకు వివరించారు. అయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా కార్యవర్గం కొనసాగుతుండటంపై సభ్యుల్లో ఆందోళన నెలకొందన్నారు. క్లబ్ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలంటే వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని కోరారు.

అర్హులైన సభ్యులతో ఓటర్ల జాబితా రూపొందించాలి

ఎన్నికల జాప్యంపై ప్రస్తుత కార్యవర్గం నుంచి వివరణ తీసుకోవాలని, అర్హులైన సభ్యులతో ఓటర్ల జాబితా రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే బైలా నిబంధనల ప్రకారం అడహాక్ కమిటీని ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అరెల్లి కిరణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన నాగరాజు, కోశాధికారి పల్లె రవి వంశీ మోహన్, ఉపాధ్యక్షుడు మెహన్ రావు, సహాయ కార్యదర్శి బూర నగేష్, కార్యవర్గ సభ్యులు సలెందర్ రవీందర్, ముల్క రవి, దాసరి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో కొమరం భీమ్ వర్ధంతి



అక్షరశక్తి, గూడూరు, నవంబర్ 2 : ఆదివాసీల హక్కుల కోసం జల్‌జంగల్‌జమీన్ నినాదంతో పోరాడిన గోండు వీరుడు కొమరం భీమ్ 86వ వర్ధంతిని సోమవారం గూడూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ ఉద్యోగుల రాష్ట్ర నాయకుడు ఐలబోయిన వీరయ్య మాట్లాడుతూ.. తెలంగాణ విముక్తి, ఆదివాసీల హక్కుల సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన పోరాటయోధుడు కొమరం భీమ్ అని కొనియాడారు. జల్ జంగల్‌జమీన్ నినాదంతో ఆదివాసీలకు నీరు, అడవి, భూమిపై సర్వహక్కులు ఉండాలని ఆయన ఉద్యమించారని పేర్కొన్నారు. ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. 1901 అక్టోబర్ 22న ఆసిఫాబాద్ జిల్లాలోని సంకేపల్లి గ్రామంలో జన్మించిన కొమరం భీమ్, అడవి బిడ్డల హక్కుల కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. అటవీశాఖ అధికారుల వేధింపులు, జమీందారుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించారని గుర్తుచేశారు. నిజాం నవాబు సైన్యంతో పాటు స్థానిక భూస్వాములకు వ్యతిరేకంగా అనేక గెరిల్లా పోరాటాలు చేశారని చెప్పారు. 1940 అక్టోబర్‌లో జోడేఘాట్ అడవుల్లో నిజాం బలగాలతో జరిగిన పోరాటంలో వీరమరణం పొందారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగులు పూణేం సమ్మయ్య, దారం స్వామి, ఈసం సురేందర్‌రావు, కుంజ సురేందర్, మోకాళ్ల వెంకన్న, అల్లెం యశోద, ఈక శ్రీలత, మంజుల, లక్ష్మి, అమృత, ఆదివాసీ యువకులు చాపల శ్రీపత్, సందీప్, పృథ్వీరాజ్, జగదీశ్వర్, సాయి, ఆదివాసీ సంఘ నాయకులు పొడుగు రామారావు, ఈసం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం

- ప్రజాదివాస్‌లో 13 అర్జీలు స్వీకరించిన భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



అక్షరశక్తి, భూపాలపల్లి, నవంబర్ 2 : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి మొత్తం 13 ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ.. ఒక్కో ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి పైరవీలు, మూడో వ్యక్తుల ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయడం పోలీసుల ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదివాస్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఎస్పీ స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే మౌనమెందుకు?

కాజీపేట వైఎస్సార్ నగర్ భూ వివాదంపై ఎమ్మెల్యే నాయిని మౌనం

- 2005లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గుడిసెల ఏర్పాటు
- వైఎస్సార్ నగర్ పేరుతో కాలనీ.. వందకుపైగా కుటంబాల నివాసం
- ఇంటినంబర్లు, ఆధార్‌కార్డులు, లేబర్‌కార్డులు ఇక్కడి అడ్రస్‌తోనే
- స్వయంగా మైసమ్మతల్లి గడిని నిర్మించుకున్న పేదలు
- గత ఎన్నికల సమయంలో ప్రచారం చేసిన నాయిని
- ఆలయంలోనూ ప్రత్యేక పూజలు
- ఆరేడు నెలలుగా వైఎస్సార్‌నగర్‌పై కుట్రలు
- వందల కోట్ల విలువైన భూమిని కొట్టేసే ప్రయత్నం
- నకిలీ ఓనర్‌ను సృష్టించి, అండగా ఉంటున్న కాంగ్రెస్ నేతలు?
- ఖాళీ చేయించే బాధ్యతకు భారీ మొత్తంలోనే ఒప్పందం!
- రౌడీమూకలను రంగంలోకి దించిన వైనం
- ఇంత జరుగుతున్నా నాయిని మౌనంపై అనేక ప్రశ్నలు
- కాంగ్రెస్ పార్టీకి తీవ్రనష్టం తప్పదంటూ ప్రజల్లో చర్చ

అక్షరశక్తి, ప్రధానప్రతినిధి: గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ కాజీపేట వైఎస్సార్ నగర్‌లో పేదల గుడిసెలను కూల్చివేసే కుట్రలు జరుగుతున్నా.. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారు? నాడు వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు స్వయంగా పేదల కోసం గుడిసెలు వేయిస్తే.. ఇప్పుడు వాటిని తొలగించే కుట్రలో ఇదే పార్టీ నేతలే భాగస్వాములవుతున్నారనే ఆరోపణలు బలంగా వస్తున్నా..



వైఎస్సార్ నగర్ ఎన్నికల ప్రచారంలో నాయిని(ఫైల్)

ఎందుకు మాటకూడా మాట్లాడడం లేదు? గత అసెంబ్లీ ఎన్నికల్లో స్వయంగా వైఎస్సార్ నగర్‌లో తిరిగి, ఓట్లు అభ్యర్థించిన నాయిని.. ఇప్పుడెందుకు అటువైపు కన్నెత్తిచూడడం లేదు? వైఎస్సార్‌నగర్ భూమిని కొట్టేసే కుట్రలో స్వయంగా పార్టీ కోసం పనిచేసిన శ్రేణులే బలైపోయే ప్రమాదం ఉన్నా.. ఎందుకు పట్టించుకోవడం లేదు..? గుడిసెలను ఖాళీ చేయించేందుకు ఓ నాయకుడు బెదిరింపులకు పాల్పడుతున్నా.. రౌడీమూకలను పేదలపైకి పంపిస్తున్నా.. తనకేమీ పట్టనట్లు ఉండడంలో ఆంతర్యమేమిటి..? ఇప్పుడు ఇవే ప్రశ్నలు గ్రేటర్ ప్రజల మెదళ్లను తొలుస్తున్నాయి. పేదలకు అన్యాయం జరుగుతున్న సమయంలో అండగా నిలబడాల్సిన స్థానిక ఎమ్మెల్యే మౌనంగా ఉంటే.. ఇక వారికి దిక్కెవ్వరు? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైఎస్సార్ నగర్ ఏర్పాటు

కాజీపేట చౌరస్తాకు సమీపంలోని భూమిలో సుమారు రెండు దశాబ్దాలుగా పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలోనే కాంగ్రెస్‌లు నేతలు ఈ భూమిలో పేదల కోసం గుడిసెలు వేయించారు. సరిగ్గా 2005, ఫిబ్రవరి 5వ తేదీనాడు వైఎస్సార్ నగర్ పేరుతో కాలనీ ప్రారంభమైంది. దీనిని ప్రభుత్వ భూమిగానే పేర్కొంటూ స్వయంగా కాంగ్రెస్ పార్టీ నేతలే గుడిసెలు వేయించారు. నాడు కాంగ్రెస్ నేతలు, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు స్వయంగా వైఎస్సార్‌నగర్‌ను సందర్శించారు. పేదలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీకి జై కొట్టామని, దాదాపు ప్రతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌పార్టీవైపే నిలబడ్డామని పేదలు చెబుతున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అంటే సుమారు 23ఏళ్లుగా ఈ భూమి తమదేనంటూ ఎవరూ రాలేదని, అటువైపు కన్నెత్తి చూడలేదని, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలోనూ ఎలాంటి వివాదమూ తలెత్తలేదని గుడిసెవాసులు చెబుతున్నారు.

అన్నీ ఇక్కడి నుంచే...

వైఎస్సార్ నగర్‌లో సుమారు 100కుపైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అందరికీ వైఎస్సార్‌నగర్ పేరుతోనే ఇంటినంబర్లు, ఆధార్‌కార్డులు, వెహికిల్ లైసెన్సులు, లేబర్‌కార్డులు, ఎన్నికల గుర్తింపు కార్డులు ఉన్నాయి. అధికారులు విద్యుత్ సౌకర్యం కూడా కల్పించారు. అంతే గాకుండా, కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కూడా అధికారులు ప్రయత్నాలు కూడా చేశారు. వైఎస్సార్ నగర్‌లో మైసమ్మతల్లి ఆలయాన్ని స్వయంగా పేదలే నిర్మించుకొని నిత్యం పూజలు చేస్తున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో స్వయంగా నాయిని రాజేందర్‌రెడ్డి ఈ గుడిలో పూజలు చేశారు. స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. వైఎస్సార్ హయాంలో తమకు గుడిసెలు దక్కాయన్న విశ్వాసంతో కాంగ్రెస్ కోసం నిరంతరం పనిచేశారు. ప్రతీ ఎన్నికల్లో పార్టీకి జైకొట్టారు. స్వయంగా బూత్ కన్వీనర్ కూడా ఇక్కడి నుంచే ఉన్నారు.



ఆరేడు నెలలుగా కుట్రలు

ఇలా ఎలాంటి వివాదం లేకుండా 20ఏళ్లకుపైగా ఇక్కడ జీవిస్తున్న పేదలను గత ఆరేడు నెలలుగా రోడ్డున పడేసే కుట్రలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నడూలేని వైఎస్సార్ నగర్ భూమికి ఇప్పుడు ఒక్కసారిగా ఓ నకిలీ యజమాని పుట్టుకొచ్చినట్లు సమాచారం. ఆ నకిలీ ఓనర్ కోసం ఓ కాంగ్రెస్ నేత గట్టిప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వైఎస్సార్ నగర్ నుంచి పేదలను వెల్లగొట్టి, గుడిసెలను తొలగించే బాధ్యతను సదరు కాంగ్రెస్ నేత తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం భారీ మొత్తంలోనే డీల్ కుదిరినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందు కోసం సదరు కాంగ్రెస్ నేత పలు వ్యూహాలు కూడా రచిస్తున్నట్లు సమాచారం. ఇతర ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని, ఇక్కడ మీరు గుడిసెలు కూలగొట్టుకొని వెళ్లిపోవాలని, అప్పుడు మాత్రమే ఇండ్లు, పట్టాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పడమేకాదు.. గుడిసెవాసుల మధ్య ఐక్యతను దెబ్బతీసేందుకు, లొల్లిపెట్టించేందుకు కుట్రలు పన్నుతున్నట్లు సమాచారం.

పార్టీకి నష్టం తప్పదా....

నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్వయంగా కాంగ్రెస్ నాయకులే వైఎస్సార్‌నగర్ ఏర్పాటు చేస్తే.. ఇప్పుడే ఇదే పార్టీ నాయకులు వందల కోట్ల విలువచేసే వైఎస్సార్ నగర్ భూమిని కొట్టేసే కుట్రలో భాగస్వాములవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పోలీస్‌స్టేషన్ ఎదురుగానే ఉన్న వైఎస్సార్ నగర్‌లో రౌడీమూకలు తిరుగుతూ గుడిసెవాసులను బెదిరిస్తున్నారు. ఖాళీ చేయాలని దాడులకు పాల్పడుతున్నారు. అయినా.. పోలీసులు పట్టించుకోవడంలేదని, కనీసం స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కూడా మౌనంగా ఉంటున్నారని గుడిసెవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో వైఎస్సార్ నగర్ నుంచి కార్యకర్తలు ఫోన్ చేస్తే మాట్లాడిన నాయిని.. ఇప్పుడు కనీసం తమ బాధను వినిపించుకోవడంలేదని గుడిసెవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే..ఈ పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం చేస్తాయనే వాదన కూడా వినిపిస్తోంది. వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోకతప్పదనే చర్చ స్థానికుల్లో జరుగుతోంది.

అలుపెరగని విప్లవ కార్మికోద్యమ నేత ముక్తార్ పాష

సాధినేని వెంకటేశ్వరరావు

అక్షరశక్తి, మహబూబాబాద్ : అమరుడు ముక్తార్ పాష జీవితాంతం పీడిత ప్రజల కోసం పోరాడాడని, ప్రధానంగా కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటాలు నిర్వహించాడని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. అమరవీరుల సంస్మరణ వారంలో భాగంగా కొత్తపేటలో అమరుడు యస్కే ముక్తార్ పాషా స్మారక స్తూపం వద్ద యాతం రమణారెడ్డి జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల గుండాల మండలంలో, మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ముక్తార్ పాష ప్రజల కష్టాలను చూసి చలించి కమ్యూనిస్టుగా మారాడన్నారు. ఈ ప్రాంతంలో ఇనుపరాయి గని కార్మిక సంఘం, పెంకు కార్మికుల సంఘం, గుమస్తాల సంఘం, హమాలీల సంఘం, షాప్ ఎంప్లాయిస్ యూనియన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, గోడౌన్ కార్మికుల సంఘం లాంటి ఎన్నో సంఘాలను స్థాపించి వారి హక్కుల కోసం పోరాడాడని, ఈ ప్రాంతంలో కూలి రేట్ల పెరుగుదల కోసం, ఆదివాసి గిరిజనుల హక్కుల కోసం నిరంతరం పోరాడాడని గుర్తు చేశారు. కరోనాకాలంలో గత ఆరు సంవత్సరాల క్రితం పాష అమరుడయ్యాడని, ఆయన కృషి ఆయన పోరాట పటిమ పార్టీ శ్రేణుల, ప్రజల హృదయాల్లో ఎల్లకాలం నిలిచి ఉంటాయని ఆయన అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం పాష లాంటి ఎందరో వీరులు రక్త తర్పణలు చేశారని, చారు మజుందార్, చండ్ర పుల్లారెడ్డి, సత్యనారాయణ సింగ్, దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, మాదాల నారాయణస్వామి, భత్తుల వెంకటేశ్వరరావు, పోట్ల రామనర్సయ్య లాంటి విప్లవ యోధులు దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి అమరులయ్యారని అన్నారు.దేశంలో దోపిడీ వ్యవస్థ రాజ్యమేలుతుందని, కాకులను కొట్టి గద్దలకి వేసిన చందంగా శ్రమజీవులను దోపిడీ చేసి సంపన్నులకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు.





ప్రభుత్వ రంగ సంస్థలను దేశ,విదేశీ సామ్రాజ్యవాదులకు అప్పనంగా కట్టబెడుతూ ప్రభుత్వాలు దళారులుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. దేశ సంపదను రక్షించాలని, ఆ సంపద పేదలపరమైనప్పుడే స్వాతంత్ర్యానికి అర్థం వుంటుందని అన్నారు. అమరులు చూపిన బాటలో పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటాలను తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మాధంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, పార్టీ గ్రామ నాయకులు కందగట్ల రాముడు, చల్లా కృష్ణ, మెరుగుమల్ల శంకర్, నిరంజన్, సత్యం, శ్రీను, మాచర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యువత పొగాకుకు దూరంగా ఉండాలి

అక్షరశక్తి,భూపాలపల్లి: యువతను పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంచి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 'పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమం (Tobacco Free Youth Campaign 4.0)' ప్రారంభమైంది. కేంద్ర ఆరోగ్య శాఖ, జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం (NTCP) ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుండి డిసెంబర్ 26 వరకు 60 రోజుల పాటు ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. పొగాకు, గుట్కా, సిగరెట్ల వినియోగం వల్ల క్యాన్సర్, గుండె మరియు ఊపిరితిత్తుల సంబంధిత తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను కఠినంగా నిరోధిస్తామని తెలిపారు. యువత పొగాకు వ్యసనానికి దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు, విద్యాశాఖ అధికారి, ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ దేవేందర్, కోఆర్డినేటర్ మురళీధర్ రెడ్డి మరియు ఇతర వైద్య అధికారులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఏ రాష్ట్ర కో కన్వీనర్‌గా తిరుపతి



అక్షరశక్తి, కేయూ క్యాంపస్: ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ గా కేయూ పరిశోధక విద్యార్థి డి.తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జాతీయ ఉపాధ్యక్షులు వేమన తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వామపక్ష విద్యార్థి సంఘంలో పనిచేసిన తిరుపతి గతంలో జిల్లాలో విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం, విద్యార్థుల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు నిర్వహించారని, పేద విద్యార్థుల తరపున, గతంలో జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహించారని, ఆమరణ నిరాహార దీక్షలు చేశారని, ఎన్నో నిర్బంధాలను కేసులను ఎదుర్కొన్న తిరుపతిని ఏఐఎస్ఏ రాష్ట్ర కో కన్వీనర్ గా గా ఎన్నుకోవడం పట్ల కేయూ పరిశోధక విద్యార్థులు, జనగాం రాజారం , సిహెచ్ ఆంజనేయులు, బి నాగరాజు, చందు, తిరుపతి, ప్రసాద్, సూర్య కిరణ్ హర్షం వ్యక్తం చేశారు.

3 నుంచి తెలంగాణ పోలీస్ క్రీడా పోటీలు

- **జేఎన్ఎస్, కిట్స్, భీమారం ఎస్వీఎస్ కళాశాలల్లో నిర్వహణ**
- **రాష్ట్రవ్యాప్తంగా 1,535 మంది పోలీస్ క్రీడాకారుల భాగస్వామ్యం**

అక్షరశక్తి, హనుమకొండ, నవంబర్ 2 : ఐదో తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2026 (క్లస్టర్-డి) పోటీలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆతిథ్యమిస్తోంది. ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు మూడు రోజులపాటు హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియం, కిట్స్ కళాశాల, భీమారంలోని ఎస్వీఎస్ కళాశాలల్లో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ విభాగాలకు చెందిన మొత్తం 1,535 మంది పోలీస్ క్రీడాకారులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ క్రీడా సమరం ద్వారా పోలీసు సిబ్బందిలో క్రీడా ప్రతిభను వెలికితీయడంతోపాటు క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించనున్నట్లు తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం

అక్షరశక్తి, నర్సంపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నర్సంపేటలోని బస్టాండ్ సర్కిల్ సమీపంలో మంగళవారం ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ రక్షణ సేన మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. బోడ అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు బాధ్యతగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రధానాంశాలు:

- జాబ్ క్యాలెండర్ డిమాండ్: నిరుద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రతి నెలా ఉద్యోగాల భర్తీకి 'జాబ్ క్యాలెండర్' విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
- అవగాహన కల్పించడమే లక్ష్యం: అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించి, నమోదు పూర్తి చేయించడమే ఈ కేంద్రం ఏర్పాటు వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశమని తెలిపారు.
- శాసనమండలిలో పోరాటం: పట్టభద్రుల మరియు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలి వేదికగా తెలంగాణ రక్షణ సేన చిత్తశుద్ధితో పోరాడుతుందని స్పష్టం చేశారు.
- ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు అరుణ్, విజ్ఞాన్ రెడ్డి, సందీప్, మహేందర్, సంతోష్, తరుణ్, దేవేందర్, సురేష్, విగ్నేష్, నరేష్, నాగరాజు, అభిషేక్ రెడ్డి, సాయి వంశీ, కిషన్, భరత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో అమల్లోకి వచ్చిన నూతన సమీకృత

గ్రావెల్ నిర్వహణ విధానం



- **అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు ఇంటిగ్రేటెడ్ గ్రావెల్ పర్మిషన్ పోర్టల్**
- **గ్రావెల్ అనుమతుల కోసం సులభతరమైన ఆన్‌లైన్ విధానం ప్రారంభం**
- **మూడు నుంచి ఐదు రోజుల్లో అనుమతులు మంజూరు**
- **హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**
- **ఇంటిగ్రేటెడ్ గ్రావెల్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ను లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్**
- **నూతన విధానం వివరాలను మీడియాకు వెల్లడించిన కలెక్టర్**



అక్షరశక్తి, హన్మకొండ : అక్రమ మైనింగ్ కు అడ్డుకట్ట వేయడంతో పాటు మట్టి (గ్రావెల్) తవ్వకాలకు అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు సమీకృత గ్రావెల్ నిర్వహణ విధానంను అమలు చేస్తూ ప్రజలకు అందుబాటులో నూతనంగా పోర్టల్ ను తీసుకువచ్చినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన సమీకృత గ్రావెల్ (మట్టి) నిర్వహణ విధానం (ఇంటిగ్రేటెడ్ గ్రావెల్ మేనేజ్మెంట్ సిస్టం) పోర్టల్ ను జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సమీకృత గ్రావెల్ నిర్వహణ విధానం అమలు గురించిన వివరాలను అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ మీడియాకు వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ....ఈ విధానం ద్వారా పౌరులు తమ మొబైల్ నంబర్ నమోదు చేసి, ఓటీపీ ద్వారా సులభంగా లాగిన్ అయి గ్రావెల్ తవ్వకాలకు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. దరఖాస్తులు సంబంధిత అధికారులకు చేరతాయని, రెవెన్యూ భూములకు సంబంధించిన అనుమతులను పరిశీలించి మూడు నుంచి ఐదు రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమన్వయంతో ఈ పోర్టల్‌ను అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు.

నీటిపారుదల శాఖకు సంబంధించిన అంశాలుంటే ఆ శాఖ లాగిన్‌కు కూడా దరఖాస్తును పంపించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు సమయంలో ఎక్కువ వివరాలు అడగకుండా ప్రాథమికంగా ఆధార్, తదితర వివరాలతో పాటు గ్రావెల్ ఎక్కడి నుంచి తీసుకోవాలనుకుంటున్నారనే వివరాలను మాత్రమే నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. సొంత పట్టా భూమి నుంచి గ్రావెల్ తీసుకోవాలనుకుంటే పట్టాదారు పాస్‌బుక్ కాపీని అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇతరుల పట్టా భూమి నుంచి తీసుకోవాలనుకుంటే సంబంధిత భూయజమాని నుండి సమ్మతి పత్రాన్ని అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.

ప్రభుత్వ భూముల విషయంలో సర్వే నంబర్, జియో కోఆర్డినేట్స్ తదితర వివరాలను సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. దరఖాస్తుల పరిశీలన కోసం రెవెన్యూ శాఖకు మూడు పేజీల చెక్‌లిస్ట్‌ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మట్టి (సిల్ట్) కోసం దరఖాస్తు చేసుకున్న సందర్భాల్లో రెవెన్యూ శాఖకు, దానిని నీటిపారుదల శాఖకు ఫార్వర్డ్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిపారుదల శాఖ రెండు రోజుల్లో పరిశీలించి తిరిగి రెవెన్యూ శాఖకు పంపిస్తుందన్నారు. రెవెన్యూ శాఖ ఎన్ఓసీ ఇచ్చిన అనంతరం, పరిమాణం ఎక్కువగా ఉన్నట్లయితే మైనింగ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సి ఉంటుందన్నారు.

పరిమాణం తక్కువగా ఉంటే జిల్లా లాగిన్‌కు వచ్చిన అనంతరం నేరుగా అనుమతులు జారీ చేస్తారని వివరించారు.

అనుమతి మంజూరైన తర్వాత పూర్తి వివరాలతో కూడిన క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుందన్నారు. ఎంత పరిమాణంలో గ్రావెల్‌కు అనుమతి ఇచ్చారు, ఏ ప్రాంతం నుంచి తీసుకెళ్లాలి, ఏ లొకేషన్‌కు అనుమతి ఇచ్చారు, ఏ సమయానికి అనుమతి ఉంది అనే వివరాలు అందులో స్పష్టంగా ఉంటాయన్నారు.

అలాగే అనుమతించిన ట్రాక్టర్లు, ఇతర వాహనాల నంబర్లు కూడా నమోదు అవుతాయని, అనుమతి పొందిన వాహనాల ద్వారా మాత్రమే గ్రావెల్ (మట్టి)తరలించాల్సి ఉంటుందన్నారు.

ఈ ప్రక్రియలో గ్రామ పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. అనుమతించిన ట్రిప్పుల సంఖ్య, వాస్తవంగా తరలించిన ట్రిప్పుల సంఖ్యను పర్యవేక్షించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ పోర్టల్ వినియోగంపై రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కూడా అందించినట్లు వెల్లడించారు. ఈ పోర్టల్ నుండి మట్టి (గ్రావెల్) అనుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత రుసుము గ్రామ పంచాయతీలకు వెళ్తుందని తెలిపారు. ఈ విధానంలో గ్రామ పంచాయతీలకు కూడా ప్రోత్సాహకం ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

ఈ పోర్టల్ ఇసుకకు సంబంధించినది కాదని, (మట్టి)గ్రావెల్ మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ఇసుక కోసం ఇప్పటికే ప్రత్యేక పోర్టల్ ఉందని తెలిపారు. జిల్లాలో నూతనంగా తీసుకువచ్చిన ఈ విధానం ద్వారా ఇసుక అనుమతులు జారీ చేయడం జరగదని తెలిపారు. ఇప్పటికే గనుల శాఖ వద్ద ఒక పోర్టల్ ఉన్నప్పటికీ, అది ప్రధానంగా ప్రభుత్వ పనులకు సంబంధించిన పెద్ద మొత్తంలో మైనింగ్ అనుమతుల కోసం మాత్రమే ఉపయోగపడుతోందన్నారు. జాతీయ రహదారుల వంటి పనులకు 2వేలు లేదా 3వేల మెట్రిక్ టన్నుల పరిమాణంలో అనుమతులు తీసుకునే ప్రక్రియ అందులో ఉందని వివరించారు. అయితే గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, ఇతర చిన్నచిన్న పనుల కోసం తక్కువ పరిమాణంలో గ్రావెల్(మట్టి) అవసరమైనప్పుడు అనుమతులు ఎలా పొందాలో ప్రజలకు స్పష్టత ఉండటం లేదన్నారు. అలాంటి వారి సౌలభ్యం కోసమే జిల్లాలో ఈ సులభతరమైన పోర్టల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. గ్రావెల్ అవసరమైన ప్రతి ఒక్కరూ ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో సమీకృత గ్రావెల్(మట్టి) నిర్వహణ విధానం, అమలు గురించి మీడియా ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్, అదనపు కలెక్టర్, మైనింగ్ ఏడీ నివృత్తి చేశారు.

జిల్లాలో నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన ఇంటిగ్రేటెడ్ గ్రావెల్ మేనేజ్మెంట్ సిస్టం (ఐ జి ఎం ఎస్) పోర్టల్ కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్, ఇతర అధికారులు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డిఆర్ఓ శ్రీనివాస్, మైనింగ్ శాఖ ఏడి రామాచారి, డి ఆర్ డి ఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, జి డబ్ల్యూ ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, సి సెక్షన్ సూపరింటెండెంట్ చల్లా ప్రసాద్,సీజీజీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధాకృష్ణ, ఈడీఎం శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ నగర్ పేదలకు పట్టాలివ్వాలి



30 ఏళ్లుగా నివాసముంటున్న వారికి పక్కా ఇళ్లు నిర్మించాలి

అక్షరశక్తి, కాజీపేట, నవంబర్ 2 : గ్రేటర్ వరంగల్ పరిధి కాజీపేటలోని వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని మాజీ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. మూడు, నాలుగు దశాబ్దాలుగా అక్కడే నివాసముంటున్న పేదలను నిరాశ్రయులను చేయడం అన్యాయమని, వారి గుడిసెలను కూల్చేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పేదలకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరోవైపు, పథకాల పేర్లు మార్చడం కాదని, పేదల బతుకులు మార్చాలని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నేతలే గుడిసెలు వేయించి, ఇప్పుడు అదే పార్టీ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి వాటిని కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

పేదల పక్షాన బీఆర్ఎస్, సీపీఎం, ప్రజాసంఘాల ర్యాలీ

వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీఆర్ఎస్ పార్టీ, సీపీఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కాజీపేట చౌరస్తా నుంచి తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. పెద్ద సంఖ్యలో గుడిసెవాసులు, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. వైఎస్సార్ నగర్‌లో దాదాపు మూడు, నాలుగు దశాబ్దాలుగా పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని తెలిపారు. అక్కడ దేవాలయాలతోపాటు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన రహదారులు, విద్యుత్ దీపాలు, నల్లా నీరు, ఇతర మౌలిక సదుపాయాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇన్నేళ్లుగా నివాసముంటున్న పేదలకు కనీసం ఇంటి పట్టాలు కూడా ఇవ్వకపోవడం విచారకరమన్నారు.

> పేదల గుడిసెలు కూల్చితే సహించేది లేదు..
>
> భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి
>
> కాంగ్రెస్ నేతలే గుడిసెలు వేయించి..
>
> నేడు వారే కూల్చివేతలకు పాల్పడుతున్నారు
>
> పథకాల పేర్లు మార్చడం కాదు.. పేదల బతుకులు మార్చాలి
>
> వినోద్‌కుమార్, దాస్యం వినయ్‌భాస్కర్

గుడిసెవాసులు భయపడొద్దు.. అండగా ఉంటా

గుడిసెవాసులను ఉద్దేశించి వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి పోరాడిన తమకు పేదల హక్కుల కోసం పోరాడటం కొత్తేమీ కాదన్నారు. కొందరు పోలీసులు తనను, తమ నాయకులను బెదిరిస్తున్నారని సమాచారం వస్తోందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చినవారి అండ చూసుకొని కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. ఏ ఒక్క గుడిసెవాసి కూడా భయపడాల్సిన అవసరం లేదని, వారి పక్షాన తాను పోరాటం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు కారు ఉపేందర్, సాంబయ్య, జనసేన పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి పద్మజదేవి, పూలే సంఘం నాయకుడు కేదల ప్రసాద్, డీబీఎఫ్ నాయకుడు మాదాసు సురేష్ మాట్లాడుతూ.. వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు అండగా ఉంటామని ప్రకటించారు. 30 ఏళ్లుగా నివాసముంటున్న పేదలపై దాడులు చేయడం, వారి గుడిసెలను తొలగించేందుకు ప్రయత్నించడం సరికాదన్నారు. పాలకులు పేదలకు అండగా ఉండాల్సింది పోయి, భూకబ్జాదారులు, బడాబాబులకు మద్దతుగా నిలుస్తున్నారని విమర్శించారు. పోలీసు, రెవెన్యూ వ్యవస్థలు పేదల పక్షాన నిలిచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

సీలింగ్ భూముల రికార్డుల్లో మార్పులపై అనుమానాలు

వైఎస్సార్ నగర్ గుడిసెవాసులు నివసిస్తున్న స్థలం వాస్తవానికి అర్బన్ సీలింగ్ భూమి అని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. సర్వే నంబర్లు 70, 71, 72కు సంబంధించిన భూముల విషయంలో రికార్డులు మారుతున్నాయని ఆరోపించారు. ఈ భూముల వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి ఉంటే పేదలకు పట్టాలు మంజూరు చేసి, పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సూచించారు. పేదల గుడిసెలను కూల్చడం కాకుండా వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

భూకబ్జాదారులతో ఎమ్మెల్యే డీల్ ఎంత?

మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి గుడిసెలనే కూల్చేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. కాంగ్రెస్ నాయకులే గతంలో వైఎస్సార్ పేరుతో కాజీపేటలో గుడిసెలు వేయించి, ఇప్పుడు అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి వాటిని కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కూల్చివేతలను నిలిపివేసి, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని హితవు పలికారు. భూ కబ్జాదారులతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి ఉన్న సంబంధాలేమిటని, భూ కుంభకోణంలో ఆయనకు వాటా లేకపోతే పేదలకు అండగా నిలవాలని ప్రశ్నించారు. 15 ఏళ్లుగా అనుమతులు రాని వైఎస్సార్ నగర్ సమీపంలోని కాంప్లెక్స్‌కు ఎమ్మెల్యేగా నాయిని బాధ్యతలు చేపట్టిన వెంటనే అనుమతులు ఎలా వచ్చాయని నిలదీశారు. కాంగ్రెస్ నాయకులు ఒక ముఠాగా ఏర్పడి భూదోపిడీకి తెరలేపారని ఆరోపించారు.

కడియం శ్రీహరికి పేదల సమస్య పట్టదా?

వైఎస్సార్ నగర్ భూముల విషయంలో గతంలో జరిగిన పరిణామాలను వినయ్‌భాస్కర్ ప్రస్తావించారు. సుమారు 30 ఏళ్ల క్రితం తన తండ్రి స్వర్గీయ ప్రణయ్‌భాస్కర్, కడియం శ్రీహరి, విజయరామారావు తదితరులు ఈ అర్బన్ సీలింగ్ భూమిలో బస్టాండ్ నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపారని గుర్తుచేశారు. 2014 ఎన్నికల సమయంలో తాను, అప్పటి ఎంపీ అభ్యర్థి కడియం శ్రీహరి వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నేడు పార్టీ మారి కాంగ్రెస్‌లో కొనసాగుతున్న కడియం శ్రీహరి ఆ పేదల సమస్యను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి పేదలకు న్యాయం చేయాలని కోరారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన నిలిచే వ్యక్తినని, చిల్లర విమర్శలకు భయపడేది లేదని వ్యాఖ్యానించారు.

గుడిసెవాసులకు ప్రాణహాని ఉందని ఆవేదన

ఈ సందర్భంగా వైఎస్సార్ నగర్‌కు చెందిన గుడిసెవాసి నీరటి పావని మాట్లాడుతూ.. తాము సుమారు 30 ఏళ్లుగా కాజీపేట వైఎస్సార్ నగర్‌లో నివసిస్తున్నామని తెలిపారు. ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగామని, తమకు ఇళ్ల పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బెదిరింపులు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గుడిసెలపైకి జేసీబీలు వస్తున్నాయని, కొందరి నుంచి ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బైఠాయింపు.. కాసేపు ఉద్రిక్తత

ర్యాలీ ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకోగానే పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో వినోద్‌కుమార్, వినయ్‌భాస్కర్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గుడిసెవాసులను ఉద్దేశించి నాయకులు ప్రసంగించిన అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన అధికారులు నిరసనకారుల నుంచి వినతిపత్రం స్వీకరించారు. వైఎస్సార్ నగర్ భూ వివాదంపై సమగ్ర విచారణ జరిపి, పేదలకు న్యాయం చేయాలని, వారి నివాసాలకు రక్షణ కల్పించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యుడు నార్లగిరి రమేష్, మాజీ కార్పొరేటర్లు సంకు నర్సింగరావు, సోదా కిరణ్, తండమల్ల వేణు, జోరిక రమేష్, ఉడతల సారంగపాణి, వద్దిరాజ్ గణేష్, మేకల బాబురావు, బీఆర్ఎస్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, రంజిత్, పున్నం చందర్, దువ్వ కనకరాజు, కోటిలింగం, మనోజ్, కొండ శ్రీను, ఖలీల్, ఆర్టీఏ మాజీ సభ్యుడు కాటాపూర్ రాజు, సీనియర్ నాయకులు సుంచు కృష్ణ, రామ్మూర్తి, మర్యాల కృష్ణ, నయీంజుబేర్, అష్టల్, యాదగిరి, రఘు, ప్రభాకర్, ఎస్కే మహమూద్, శ్రీకాంత్ చారి, రాబర్ట్, బాచి, రామ్‌చందర్, కోండ్ర శంకర్, బరిగెల వినయ్, శ్రీను, రాజ్‌కుమార్, విజయ్, కిట్టు, శ్రీనాథ్, పాము రాజేష్, సుబ్బు, వినీల్‌రావు, వీరస్వామి, లీగల్ సెల్ బాధ్యుడు నాయిని రవి తదితరులతోపాటు వైఎస్సార్ నగర్ గుడిసెవాసులు, రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.







కాకతీయ వర్సిటీలో హాకీ క్రీడాకారుల ఎంపిక



అక్షరశక్తి, హనుమకొండ, నవంబర్ 2 : కాకతీయ విశ్వవిద్యాలయంలో సోమవారం హాకీ క్రీడాకారుల ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ మాజీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి, ప్రస్తుత డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ వై. వెంకయ్య పాల్గొనగా, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ టి. శాస్త్రి ఎంపిక పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల నుంచి సుమారు 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి మెరుగైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎంపికలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపిక ప్రక్రియలో సెలెక్టర్లుగా పీడీ శ్రీనివాస్‌రెడ్డి (ఆదిలాబాద్), యాసిన్ (వార్ధేవి), పీడీ మహేష్ (కిట్స్), డాక్టర్ అజయ్‌రెడ్డి (వార్ధేవి), పీడీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మట్టెడ కుమార్ పాల్గొన్నారు.

'ఓట్ బచావో దేశ్ బచావో' మహాసభ విజయవంతం

ఇనగాల వెంకట్రామ్ రెడ్డి




అక్షరశక్తి,హనుమకొండ: దేశ రాజధాని ఢిల్లీ వేదికగా నిర్వహించిన 'ఓట్ బచావో దేశ్ బచావో' మహాసభను జయప్రదం చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా జరిగిన ఈ బృహత్తర పోరాట కార్యక్రమంలో హనుమకొండ జిల్లా నుంచి గౌరవ శాసనసభ్యులు, స్టేట్ చైర్మన్లు, జిల్లా చైర్మన్లు, టీపీసీసీ (TPCC) సభ్యులు, జిల్లా కమిటీ ప్రతినిధులు, మండలడివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ చూపిన ఈ చొరవ, ఐక్యత పార్టీకి కొండంత బలాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లోనూ ప్రజా పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరం కలిసి కట్టుగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

అక్షరశక్తి, హన్మకొండ : ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని త్వరగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణి అనేది ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని, దీనిపట్ల ఏ అధికారి కూడా నిర్లక్ష్యం వహించరాదన్నారు ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో ఉండకుండా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ తో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ఈనాటి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 232 అర్జీలు అందాయి. ఇందులో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో 116 అర్జీలు అందగా, ఆర్డీవో కార్యాలయాల్లో 21, ఎంపీడీవో కార్యాలయాల్లో 95 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డి ఆర్ డి ఓ మేన శ్రీను, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్2026 ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి





- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- నవంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్ధం కావాలి

అక్షరశక్తి, హన్మకొండ : తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్2026) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్2026 ప్రక్రియ పురోగతి, పెండింగ్‌లో ఉన్న అంశాలు, తుది ఓటర్ల జాబితా ప్రచురణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్.రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఏఎస్‌డీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్) జాబితాలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను సంబంధిత ఆధారాలతో ధ్రువీకరించాలని, సరైన విచారణ లేకుండా ఏ ఒక్క అర్హుడైన ఓటరు పేరు తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. డిలీషన్ జాబితాలో ఉన్న ప్రతి ఓటరు వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, పేరు తొలగించడానికి గల కారణాలు, అందుకు సంబంధించిన ఆధారాలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ఓటరు నుంచి వచ్చిన అభ్యంతరాలు, వివరణలు, సమర్పించిన పత్రాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

ఫారం6 ద్వారా కొత్త ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు, ఫారం7 ద్వారా వచ్చిన అభ్యంతరాలు, ఓటరు పేరు తొలగింపునకు సంబంధించిన అభ్యర్థనలు, ఫారం8 ద్వారా వచ్చిన చిరునామా మార్పులు, ఓటరు వివరాల సవరణలు తదితర దరఖాస్తుల పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షించాలని ఆదేశించారు. ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా నిర్ణీత గడువులోగా విచారణ పూర్తి చేసి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో పేరు చేర్పులు, తొలగింపులు, మార్పులకు సంబంధించి అధికారులు తీసుకునే ప్రతి నిర్ణయానికి స్పష్టమైన కారణాలు తెలియజేస్తూ స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసుకు సంబంధించిన నోటీసులు, నోటీసుల అందజేత వివరాలు, విచారణ నివేదికలు, ఓటర్లు సమర్పించిన ఆధారాలు, సంబంధిత పత్రాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని తెలిపారు. భవిష్యత్తులో ఏవైనా అభ్యంతరాలు వచ్చినప్పుడు సంబంధిత రికార్డులు అందుబాటులో ఉండేలా పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.

నోటీసులు జారీ చేసిన ప్రతి ఓటరుకు నిబంధనల ప్రకారం స్పందించేందుకు, తమ వాదనలు వినిపించేందుకు తగిన అవకాశం కల్పించాలని తెలిపారు. క్షేత్రస్థాయి విచారణను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రతి దశలో తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

జిల్లాల వారీగా ఏఎస్‌డీ జాబితా, డిలీషన్ జాబితా, ఫారం6, 7, 8 దరఖాస్తుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణకు ముందు అన్ని వివరాలను మరోసారి పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్2026 ప్రక్రియకు సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో, నవంబర్ 26, 2026వ తేదీలోగా నోటీసుల జారీ, విచారణలు, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ 30, 2026వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించాల్సి ఉన్నందున, ఈ గడువులను దృష్టిలో ఉంచుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలో ఫారం 6,7,8 లకు సంబంధించి ప్రస్తుతం 1000 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఫోటో రోల్స్ కు సంబంధించి బిఎల్ఓ స్థాయిలో పర్యవేక్షణ పూర్తయిందని ప్రస్తుతం కొన్ని ఈఆర్వో స్థాయిలో పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాకు సంబంధించి గత ఎన్నికలో 43 వేల729 మంది ఓటర్లు ఉండగా, ఈసారి 47 వేల దరఖాస్తులు ఇప్పటికే అందినట్లు పేర్కొన్నారు.

ఇంకా కొత్త దరఖాస్తులు వస్తున్నాయని చెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై సమావేశాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశాల ద్వారా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై ప్రజల్లో అవగాహన పెరిగిందని, దరఖాస్తుల సంఖ్య పెరగడానికి ఈ కార్యక్రమాలు దోహదపడ్డాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డివో /ఈఆర్వో వెంకటేష్, హనుమకొండ తహసిల్దార్/ఏఈఆర్ఓ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌ను చెత్తరహితంగా.. ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలి

- నగరంలో ఎక్కడా చెత్త కనిపించొద్దు.. ఇంటింటికీ నిత్యం సేకరణ జరగాలి
- అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి



అక్షరశక్తి, హైదరాబాద్, నవంబర్ 2 : హైదరాబాద్‌ను పరిశుభ్రమైన నగరంగా, ట్రాఫిక్ సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మున్సిపల్ అధికారులతో నగరాభివృద్ధి, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పారిశ్రామిక ప్రాంతాల్లో చెత్త సేకరణకు ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్‌స్కేపింగ్, గార్డెనింగ్ అవసరాలకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా గ్రీన్ వాటర్ ట్యాంకర్లపై ప్రజలకు, సంబంధిత వర్గాలకు అవగాహన కల్పించాలన్నారు. నిర్మాణ రంగం, పార్కుల అభివృద్ధి, గ్రీనరీ నిర్వహణకు తాగునీటిని వినియోగించకుండా శుద్ధి చేసిన మురుగునీటిని ఉపయోగించడం ద్వారా విలువైన తాగునీటిని ఆదా చేయవచ్చని పేర్కొన్నారు. జలమండలి తొలివిడతగా 19 మురుగునీటి శుద్ధి కేంద్రాల నుంచి 28 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తుచేశారు. జీహెచ్ఎంసీతో పాటు సీంఎంసీ, ఎంఎంసీ పరిధుల్లోనూ ఈ సేవలను మరింత విస్తరించాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద వాహనాలు నిలిచిపోకుండా నిరంతరాయంగా రాకపోకలు సాగించేలా సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను అభివృద్ధి చేయాలన్నారు. ఇందుకోసం అవసరమైన ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ఎంపీ వేం నరేందర్‌రెడ్డితో పాటు హెచ్ఎండీఏ, మున్సిపల్ కార్పొరేషన్ల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

GUEST COLUMN

ఇజ్రాయెల్‌లో ప్రభుత్వ మార్పు
భారత్‌పై ప్రభావం ?



ఇజ్రాయెల్ రాజకీయాల్లో బెంజమిన్ నెతన్యాహు శకం ముగియబోతోందా? లేక సంకీర్ణ రాజకీయాల్లో తనకున్న అనుభవాన్ని ఉపయోగించుకుని మరోసారి అధికారాన్ని నిలబెట్టుకుంటారా? అక్టోబర్ 27, 2026న జరిగిన పార్లమెంటరీ ఎన్నికలు ఈ ప్రశ్నలను మరోసారి తెరపైకి తెచ్చాయి. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడితో మొదలైన భద్రతా సంక్షోభం, గాజా యుద్ధం, ఇరాన్‌తో ఘర్షణలు, బందీల సమస్య, పెరుగుతున్న జీవన వ్యయం, ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి నెతన్యాహు రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేస్తున్నాయి. అయితే ఆయన నాయకత్వంపై వ్యతిరేకత పెరిగిందనే కారణంతోనే ఆయన అధికారం కోల్పోతారని నిర్ధారించడం తొందరపాటు అవుతుంది. ఇజ్రాయెల్ ఎన్నికల వ్యవస్థలో సంఖ్యాబలం, సంకీర్ణ భాగస్వాముల మద్దతు, ప్రభుత్వ ఏర్పాటుకు జరిగే చర్చలే కీలక పాత్ర పోషిస్తాయి.

దాదాపు మూడు దశాబ్దాలుగా వివిధ విడతల్లో రాజకీయ అధికారాన్ని అనుభవించిన నెతన్యాహు ఇజ్రాయెల్ రాజకీయాల్లో అత్యంత అనుభవజ్ఞుడైన నాయకుడు. జాతీయ భద్రత, ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకోవడం, సైనిక శక్తిని పెంపొందించడం వంటి అంశాలను తన నాయకత్వానికి ప్రధాన బలాలుగా ఆయన ప్రచారం చేసుకుంటున్నారు. అయితే 2023 అక్టోబర్ 7న హమాస్ దాడిని ఇజ్రాయెల్ భద్రతా వ్యవస్థ ముందుగా గుర్తించలేకపోవడం, దాడిని నిరోధించడంలో విఫలమవడం ఆయన ప్రభుత్వంపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తాయి. ఆ దాడిలో జరిగిన భద్రతా వైఫల్యాలకు రాజకీయ బాధ్యత ఎవరు వహించాలన్నది ఎన్నికల రాజకీయాల్లో కీలక అంశంగా మారింది. బాధిత కుటుంబాలు, బందీల కుటుంబాలు, ప్రభుత్వ వ్యతిరేక వర్గాలు బాధ్యతను నిర్ధారించే సమగ్ర విచారణను కోరుతున్నాయి. తన ప్రభుత్వానికి అనుకూలమైన భద్రతా విజయాలను ప్రస్తావిస్తూ గత వైఫల్యాలపై రాజకీయ బాధ్యతను తప్పించుకోవడం మాత్రం ప్రజాస్వామ్య నాయకత్వానికి తగిన లక్షణం కాదు.

నెతన్యాహు ప్రభుత్వానికి మరో ప్రధాన సమస్య దాని సంకీర్ణ భాగస్వాముల మధ్య విభేదాలు. మితవాదులు, జాతీయవాదులు, తీవ్ర మితవాదులు, సంప్రదాయవాద మతపరమైన పార్టీలు ఒకే ప్రభుత్వంలో ఉన్నప్పటికీ వాటి ప్రాధాన్యాలు ఒకేలా లేవు. ముఖ్యంగా అల్ట్రా ఆర్థడాక్స్ యూదు పురుషులకు సైనిక సేవ నుంచి మినహాయింపులు ఇవ్వాలన్న అంశం వివాదాస్పదమైంది. దేశ రక్షణ కోసం సైనికులు పదేపదే విధులు నిర్వహించాల్సి వస్తున్న సమయంలో ఒక వర్గానికి ప్రత్యేక మినహాయింపులు ఎందుకన్న ప్రశ్న ఇతర పౌరుల్లో అసంతృప్తిని పెంచుతోంది. ప్రజలందరికీ సమాన బాధ్యతలు వర్తించాలనే ప్రజాస్వామ్య సూత్రానికి ఇటువంటి వివాదాలు పరీక్షగా నిలుస్తాయి. అధికారాన్ని కాపాడుకోవడానికి చిన్న పార్టీల డిమాండ్లకు అతిగా లొంగిపోతే, జాతీయ ప్రయోజనాలకంటే రాజకీయ మనుగడకే ప్రాధాన్యం ఇచ్చినట్లవుతుంది.

న్యాయవ్యవస్థ అధికారాలను పరిమితం చేసే సంస్కరణల విషయంలోనూ నెతన్యాహు ప్రభుత్వానికి గతంలో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. 2023లో ప్రతిపాదించిన న్యాయవ్యవస్థ మార్పులపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉన్నప్పటికీ, న్యాయవ్యవస్థ స్వతంత్రతను బలహీనపరిచే అధికారం దానికి లేదని నిరసనకారులు వాదించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో గెలిచిన ప్రభుత్వానికి పాలించే హక్కు ఉంటుంది. అయితే ఆ విజయం రాజ్యాంగ పరిమితులను ఉల్లంఘించడానికి అనుమతి ఇవ్వదు. కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, శాసనసభ మధ్య అధికార సమతుల్యత దెబ్బతింటే ప్రజాస్వామ్య సంస్థలపై విశ్వాసం క్షీణిస్తుంది. నెతన్యాహు రాజకీయ భవిష్యత్తును నిర్ణయించడంలో ఈ అంశం కూడా ప్రాధాన్యం కలిగి ఉంది.

ఇజ్రాయెల్ ఎన్నికల వ్యవస్థలోని ప్రత్యేకతలను కూడా విస్మరించకూడదు. అక్కడి పార్లమెంటు అయిన నెసెట్‌లో మొత్తం 120 స్థానాలుంటాయి. ఒక పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కనీసం 61 మంది సభ్యుల మద్దతు అవసరం. దేశవ్యాప్తంగా పార్టీలు పొందిన ఓట్ల శాతానికి అనుగుణంగా స్థానాలను కేటాయించే దామాషా ప్రాతినిధ్య విధానం అమలులో ఉంది. చెల్లుబాటైన ఓట్లలో కనీసం 3.25 శాతం సాధించిన పార్టీలకే స్థానాల కేటాయింపులో పాల్గొనే అర్హత ఉంటుంది. ఈ విధానం చిన్న పార్టీలకు కూడా ప్రాతినిధ్యం కల్పిస్తున్నప్పటికీ, ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోతే ప్రభుత్వ ఏర్పాటులో చిన్న పార్టీలే నిర్ణయాత్మక శక్తులుగా మారతాయి. అందువల్ల ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు సాధించిన పార్టీకి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం సులభం కాకపోవచ్చు.

అక్టోబర్ 27 ఎన్నికల తుది ఫలితాల ప్రకారం నెతన్యాహు నేతృత్వంలోని రాజకీయ కూటమికి 53 స్థానాలు, గాడి ఐసెన్‌కోట్ నేతృత్వంలోని ప్రధాన ప్రతిపక్ష కూటమికి 48 స్థానాలు లభించాయి. అరబ్ పార్టీలకు 19 స్థానాలు దక్కాయి. దాదాపు 78 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఈ ఎన్నికల ప్రాధాన్యాన్ని సూచిస్తోంది. అయినప్పటికీ ఏ కూటమికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 61 స్థానాల మెజారిటీ లభించలేదు. ఫలితంగా అరబ్ పార్టీల మద్దతు, ఇతర పార్టీల వైఖరి, సంకీర్ణ చర్చలు ప్రభుత్వ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. నెతన్యాహు కూటమి అతిపెద్ద రాజకీయ శక్తిగా నిలిచినప్పటికీ, దానిని ప్రభుత్వ ఏర్పాటుకు సరిపడే మెజారిటీగా భావించలేం. అలాగే ప్రతిపక్ష కూటమి స్థానాల సంఖ్య కూడా స్వతంత్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సరిపోదు. అందువల్ల రాజకీయ ప్రతిష్ఠంభన కొనసాగే అవకాశం ఉంది.



- డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.
9849328496
ramkishore.1504@gmail.com

గాజా సమస్య ఇజ్రాయెల్ రాజకీయాల భవిష్యత్తును ప్రభావితం చేసే మరో కీలక అంశం. హమాస్ దాడులను ఎదుర్కోవడం, బందీలను స్వదేశానికి తీసుకురావడం, ఇజ్రాయెల్ పౌరులకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతలే. అయితే నిరంతర సైనిక చర్యలు మాత్రమే శాశ్వత శాంతికి పరిష్కారం కాలేవు. గాజాలో పౌరుల ప్రాణనష్టం, మానవతా సంక్షోభం, పాలస్తీనా భవిష్యత్తుపై అనిశ్చితి అంతర్జాతీయంగా ఇజ్రాయెల్‌పై విమర్శలను పెంచుతున్నాయి. ఇరాన్, లెబనాన్ తదితర ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగితే ఆర్థిక వ్యయాలు పెరగడంతోపాటు దేశ భద్రతా సమస్యలు మరింత సంక్లిష్టమవుతాయి. యుద్ధ విజయాలను రాజకీయ విజయాలుగా చూపడం సులభమే కానీ, యుద్ధం ముగిసిన తరువాత స్థిరమైన శాంతిని నెలకొల్పడం అసలైన నాయకత్వ పరీక్ష.

నెతన్యాహు రాజకీయ భవిష్యత్తు గురించి చర్చించేటప్పుడు ఆయన స్థానంలో మరొక నాయకుడు వస్తే ఇజ్రాయెల్ విధానాలన్నీ మారిపోతాయని భావించడమూ వాస్తవికం కాదు. ఆయన ప్రధాన ప్రత్యర్థి ఐసెన్‌కోట్ కూడా భద్రతా అంశాల్లో కఠిన వైఖరికి మద్దతు ఇచ్చే నాయకుడే. పాలస్తీనా రాజ్య స్థాపన విషయంలోనూ ఇజ్రాయెల్‌లోని ప్రధాన యూదు రాజకీయ పార్టీల మధ్య విభేదాలు పరిమితంగానే ఉన్నాయి. కాబట్టి నాయకత్వ మార్పు ఒక్కటే గాజా సమస్యకు పరిష్కారాన్ని తీసుకురాదు. ప్రజాస్వామ్య సంస్థల బలోపేతం, ప్రభుత్వ జవాబుదారీతనం, పౌరుల సమాన హక్కులు, యుద్ధానికి రాజకీయ పరిష్కారం వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణ అవసరం.

ఇజ్రాయెల్‌లో ఎవరు అధికారంలోకి వస్తారన్న ప్రశ్న భారతదేశానికి కూడా అత్యంత ప్రాధాన్యమైనది. ఎందుకంటే భారత్–ఇజ్రాయెల్ సంబంధాలు ఇప్పుడు కేవలం దౌత్యపరమైన స్నేహానికి పరిమితం కాలేదు. రక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయం, నీటి నిర్వహణ, సైబర్ భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు వంటి అనేక రంగాలకు విస్తరించాయి. 2026 ఫిబ్రవరిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన సందర్భంగా ఇరు దేశాల సంబంధాలను ‘శాంతి, ఆవిష్కరణ, సౌభాగ్యం కోసం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం’ స్థాయికి పెంచారు. రక్షణ సహకారంతోపాటు కృత్రిమ మేధ (ఏఐ), సెమీకండక్టర్లు, క్వాంటమ్ కంప్యూటింగ్, వ్యవసాయం, నీటి నిర్వహణ, అంతరిక్ష పరిశోధన వంటి రంగాల్లో సహకారాన్ని విస్తరించేందుకు అంగీకరించారు. ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దిశగా చర్చలను ముందుకు తీసుకెళ్లాలని కూడా నిర్ణయించారు. ఈ ఒప్పందాలు, సంస్థాగత ఏర్పాట్లు భారతదేశానికి దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించగలవు.

నెతన్యాహు తిరిగి అధికారంలోకి వస్తే, మోదీతో ఆయనకు ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యం కారణంగా ఇరు దేశాల అగ్రనాయకత్వం మధ్య ఇప్పటికే ఏర్పడిన సంబంధాలు కొనసాగవచ్చు. రక్షణ పరికరాల సరఫరా, సైనిక సాంకేతిక పరిజ్ఞానం, గూఢచార సమాచార మార్పిడి, ఉగ్రవాద వ్యతిరేక సహకారం వంటి రంగాల్లో కొనసాగింపు ఉండే అవకాశముంది. అయితే వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని దేశాల మధ్య సంబంధాలను అంచనా వేయడం సరికాదు. భారత్–ఇజ్రాయెల్ భాగస్వామ్యం ఇప్పుడు ప్రభుత్వాధినేతల వ్యక్తిగత సంబంధాలను దాటి సంస్థాగత స్థాయికి విస్తరించింది. కాబట్టి నెతన్యాహు అధికారంలో కొనసాగినా, ఆయన స్థానంలో మరో నాయకుడు వచ్చినా, పరస్పర ప్రయోజనాలున్న రంగాల్లో సహకారం కొనసాగే అవకాశమే ఎక్కువ.

అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడితే సంబంధాల ప్రాధాన్యాలు, దౌత్యపరమైన భాష, కొన్ని విధానాల అమలు వేగం మారవచ్చు. గాడి ఐసెన్‌కోట్ నేతృత్వంలోని మధ్యేవాద కూటమి అధికారంలోకి వచ్చినా భారత్‌తో సంబంధాలను పూర్తిగా పునర్నిర్వచిస్తుందని భావించడానికి ప్రస్తుత పరిస్థితుల్లో ఆధారాలు లేవు. ఇజ్రాయెల్‌లో ఏ ప్రభుత్వం ఏర్పడినా దేశ భద్రత, సైనిక సామర్థ్యం, ఆర్థికాభివృద్ధి ప్రధాన ప్రాధాన్యాలుగానే ఉంటాయి. భారత్ వంటి పెద్ద మార్కెట్, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, సాంకేతిక సహకారానికి అనువైన భాగస్వామి ఇజ్రాయెల్‌కు అవసరం. అదేవిధంగా భారతదేశానికి కూడా ఆధునిక రక్షణ పరిజ్ఞానం, నీటి సంరక్షణ సాంకేతికత, వ్యవసాయ ఆవిష్కరణలు, సైబర్ భద్రతా సామర్థ్యాలు అవసరం. అందువల్ల ఇరు దేశాల సంబంధాలు వ్యక్తులకంటే ఉమ్మడి ప్రయోజనాలపై ఆధారపడతాయి.

రక్షణ రంగంలో ఈ సంబంధాల ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. భారత సైనిక వ్యవస్థలో ఇజ్రాయెల్‌కు చెందిన రాడార్లు, నిఘా వ్యవస్థలు, క్షిపణి సాంకేతిక పరిజ్ఞానం, డ్రోన్లు, ఇతర రక్షణ పరికరాలు ప్రాధాన్యం కలిగి ఉన్నాయి. ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగితే భారత రక్షణ సామర్థ్యాలు బలోపేతం కావచ్చు. అయితే ఒకే విదేశీ దేశంపై అత్యధికంగా ఆధారపడటం వ్యూహాత్మకంగా ప్రమాదకరం. యుద్ధ పరిస్థితుల్లో ఉత్పత్తి, సరఫరా, విడిభాగాల లభ్యత, సాంకేతిక సహాయం అంతరాయానికి గురయ్యే అవకాశం ఉంటుంది. ఇజ్రాయెల్‌లో దీర్ఘకాలిక యుద్ధ పరిస్థితులు లేదా ప్రభుత్వ మార్పుతో రక్షణ ఎగుమతుల ప్రాధాన్యాలు మారితే కొన్ని సరఫరాలపై ప్రభావం పడవచ్చు. అందువల్ల ఇజ్రాయెల్‌తో సహకారాన్ని కొనసాగిస్తూనే స్వదేశీ రక్షణ ఉత్పత్తి, సాంకేతిక బదిలీ, పరిశోధన, ఇతర దేశాలతో భాగస్వామ్యాలను భారత్ బలోపేతం చేసుకోవాలి. కొనుగోళ్లకే పరిమితం కాకుండా స్వయంసమృద్ధి సాధించడమే అసలైన వ్యూహాత్మక లక్ష్యం కావాలి.

భారత్‌పై ఇజ్రాయెల్ రాజకీయ పరిణామాల ప్రభావాన్ని అంచనా వేయడంలో పశ్చిమాసియా ప్రాంతీయ పరిస్థితులను విస్మరించలేం. భారత్‌కు ఇజ్రాయెల్ ఎంత ముఖ్యమో, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్ తదితర దేశాలతో సంబంధాలు కూడా అంతే కీలకం. భారతదేశానికి అవసరమైన చమురు, సహజ వాయువు సరఫరాలు, గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న లక్షలాది భారతీయుల ఉపాధి, వారి భద్రత, వాణిజ్య మార్గాలు ఈ ప్రాంత స్థిరత్వంపై ఆధారపడి ఉన్నాయి. ఇజ్రాయెల్‌లో కొత్త ప్రభుత్వం ఇరాన్‌తో ఘర్షణలను మరింత తీవ్రతరం చేస్తే లేదా ప్రాంతీయ యుద్ధం విస్తరిస్తే అంతర్జాతీయ చమురు ధరలు పెరిగే ప్రమాదం ఉంది. చమురు దిగుమతులపై ఆధారపడే భారతదేశంలో ఇంధన వ్యయం పెరిగితే రవాణా, ఉత్పత్తి, ఆహార సరఫరా ఖర్చులు పెరిగి ద్రవ్యోల్బణంపై ఒత్తిడి ఏర్పడవచ్చు. రూపాయి మారకపు విలువ, వాణిజ్య లోటు, ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపైనా పరోక్ష ప్రభావాలు పడవచ్చు. ఇవన్నీ తప్పనిసరిగా జరుగుతాయని కాదు; ప్రాంతీయ ఘర్షణలు తీవ్రతరమైతే సంభవించే ప్రమాదాలు.

ఇక్కడ భారత్ అనుసరించాల్సిన విదేశాంగ విధానం అత్యంత కీలకం. ఇజ్రాయెల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించడం ఒక అవసరమైతే, ఇరాన్‌తో దౌత్య సంబంధాలు, గల్ఫ్ దేశాలతో ఇంధన–ఆర్థిక భాగస్వామ్యం, పాలస్తీనా ప్రజల హక్కులకు మద్దతు ఇవ్వడం కూడా భారత జాతీయ ప్రయోజనాల్లో భాగమే. ఈ సంబంధాలను పరస్పర విరుద్ధమైనవిగా చూడటం వ్యూహాత్మక పొరపాటు. భారత్ గతంలో అనుసరించిన బహుముఖ దౌత్య విధానాన్ని మరింత సమర్థంగా కొనసాగించాలి. ఒక దేశంతో స్నేహం కోసం మరో దేశంతో సంబంధాలను దెబ్బతీసుకోవాల్సిన అవసరం లేదు. ఏ దేశంలోనైనా ప్రభుత్వ మార్పు జరిగినప్పుడు వ్యక్తిగత నాయకుల పట్ల ఉన్న సాన్నిహిత్యాన్ని కాకుండా, దీర్ఘకాలిక జాతీయ ప్రయోజనాలను ఆధారంగా చేసుకుని దౌత్య నిర్ణయాలు తీసుకోవాలి.

పాలస్తీనా సమస్య విషయంలోనూ భారత్ సమతుల్యమైన, సూత్రబద్ధమైన వైఖరిని కొనసాగించాల్సిన అవసరం ఉంది. ఇజ్రాయెల్ భద్రతకు మద్దతు ఇవ్వడం, ఉగ్రవాద దాడులను ఖండించడం ఎంత అవసరమో, పాలస్తీనా పౌరుల ప్రాణాలను కాపాడటం, మానవతా సహాయాన్ని అందించడం, అంతర్జాతీయ మానవతా చట్టాలను గౌరవించడం కూడా అంతే ముఖ్యం. రెండు దేశాల పరిష్కారం ద్వారా ఇజ్రాయెల్, పాలస్తీనా ప్రజలు భద్రతతో, గౌరవంతో జీవించే పరిస్థితులు ఏర్పడాలని భారత్ దీర్ఘకాలంగా మద్దతు ఇస్తోంది. ఇజ్రాయెల్‌లో ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ఈ ప్రాథమిక సూత్రాలను భారత్ విస్మరించకూడదు. నైతిక విలువలను పక్కనపెట్టి వ్యూహాత్మక ప్రయోజనాలకే పరిమితమైన విదేశాంగ విధానం దీర్ఘకాలంలో విశ్వసనీయతను దెబ్బతీస్తుంది.

ఆర్థిక రంగంలోనూ ఇజ్రాయెల్ రాజకీయ పరిణామాలు భారతదేశానికి అవకాశాలను, సవాళ్లను రెండింటినీ సృష్టించగలవు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద చర్చలు ముందుకు సాగితే భారత ఎగుమతిదారులకు, సాంకేతిక సంస్థలకు, వ్యవసాయ రంగానికి ప్రయోజనాలు కలగవచ్చు. ఇజ్రాయెల్ అభివృద్ధి చేసిన సూక్ష్మ నీటిపారుదల, నీటి శుద్ధి, ఉప్పునీటిని తాగునీటిగా మార్చే సాంకేతికత భారతదేశంలోని నీటి ఎద్దడి ప్రాంతాలకు ఉపయోగపడవచ్చు. కృత్రిమ మేధ, సైబర్ భద్రత, వైద్య సాంకేతికత, పరిశోధన రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టులు ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి దోహదపడవచ్చు. అయితే యుద్ధ పరిస్థితులు పెట్టుబడిదారుల్లో అనిశ్చితిని పెంచితే ప్రాజెక్టుల అమలు ఆలస్యం కావచ్చు. అందువల్ల ప్రభుత్వ మార్పుతో సంబంధం లేకుండా వాణిజ్య ఒప్పందాలు, పరిశోధనా భాగస్వామ్యాలు, సంస్థాగత సహకారానికి స్థిరత్వం కల్పించడం రెండు దేశాల బాధ్యత.

భారత్‌కు మరో ముఖ్యమైన అంశం అంతర్జాతీయ రవాణా, వాణిజ్య అనుసంధానం. భారత్–మధ్యప్రాచ్యం–యూరప్ ఆర్థిక కారిడార్ (ఐఎంఈసీ) వంటి ప్రతిపాదిత ప్రాజెక్టులు అమలులోకి వస్తే భారతదేశం నుంచి పశ్చిమాసియా మీదుగా యూరప్‌కు వస్తువుల రవాణాకు కొత్త అవకాశాలు ఏర్పడవచ్చు. అయితే ఈ ప్రాజెక్టుల విజయానికి ఇజ్రాయెల్‌లో రాజకీయ స్థిరత్వంతోపాటు మొత్తం ప్రాంతంలో శాంతి, భద్రత, దేశాల మధ్య సమన్వయం అవసరం. ఇజ్రాయెల్‌లో సంకీర్ణ ప్రభుత్వం బలహీనంగా ఉండటం లేదా ఇరాన్‌తో ఘర్షణలు పెరగడం ఈ ప్రాజెక్టుల అమలును సంక్లిష్టం చేయవచ్చు. కాబట్టి భారత్ ఇజ్రాయెల్‌తో సంబంధాలను బలోపేతం చేస్తూనే ఇతర ప్రాంతీయ భాగస్వాములతో సమన్వయాన్ని పెంచుకోవాలి.

అంతిమంగా, ఇజ్రాయెల్ ఎన్నికలు నెతన్యాహు వ్యక్తిగత రాజకీయ భవిష్యత్తుకే కాకుండా ఆ దేశ ప్రజాస్వామ్య దిశకు, పశ్చిమాసియా స్థిరత్వానికి, భారతదేశ విదేశాంగ విధానానికి కూడా పరీక్షగా నిలుస్తున్నాయి. నెతన్యాహు తిరిగి అధికారాన్ని నిలబెట్టుకున్నా, ఐసెన్‌కోట్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడినా, తక్షణమే భారత్–ఇజ్రాయెల్ సంబంధాల్లో మూలపూర్వక మార్పు వస్తుందని భావించడానికి కారణం లేదు. అయితే కొత్త ప్రభుత్వ ప్రాధాన్యాలు, ప్రాంతీయ ఘర్షణలపై దాని వైఖరి, రక్షణ ఎగుమతులు, ఇరాన్‌తో సంబంధాలు, గాజా సమస్యపై విధానాలు భారతదేశ ప్రయోజనాలను ప్రభావితం చేయగలవు.

భారత్ ముందున్న అసలైన సవాలు ఇజ్రాయెల్‌లో ఎవరు అధికారంలోకి వస్తారో అంచనా వేయడం కాదు; ఎవరు అధికారంలోకి వచ్చినా భారత జాతీయ ప్రయోజనాలను ఎలా రక్షించుకోవాలో నిర్ణయించుకోవడం. రక్షణలో స్వయంసమృద్ధి, ఇంధన సరఫరాల్లో వైవిధ్యం, వాణిజ్య మార్గాల భద్రత, ప్రాంతీయ దేశాలతో సమతుల్య సంబంధాలు, పాలస్తీనా సమస్యపై సూత్రబద్ధమైన వైఖరి భారత విదేశాంగ విధానానికి మార్గదర్శకాలుగా ఉండాలి. వ్యక్తుల మధ్య సాన్నిహిత్యాన్ని మించిన సంస్థాగత సంబంధాలు, తాత్కాలిక రాజకీయ ప్రయోజనాలను మించిన దీర్ఘకాలిక వ్యూహాత్మక ఆలోచన మాత్రమే భారత్‌కు స్థిరమైన ప్రయోజనాలను అందించగలవు. ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం అధికార మార్పులోనే కాదు; ప్రజల భద్రత, న్యాయం, శాంతి, అంతర్జాతీయ సహకారాన్ని ఆచరణలో నిలబెట్టడంలో ఉంది.

Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S. Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.